క్లుప్తంగా

వరినారును సంరక్షించాలి


రైతులకు సూచనలిస్తున్న నూతన్‌కుమార్

కల్హేర్(నారాయణఖేడ్): యాసంగిలో చలి తీవ్రత నుంచి వరినారు సంరక్షణ చర్యలు చేపట్టాలని డివిజన్ ఏడీఏ నూతన్ కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం నిజాంపేట మండలం మల్కాపూర్ శివారులో నారును పరిశీలించారు. వరినారు ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి మారి చనిపోతాయన్నారు. అధికారుల సలహాలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ వంశీ గౌడ్ పాల్గొన్నారు.

పారదర్శకంగా సర్వే చేయండి


సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కంది(సంగారెడ్డి): ఇందిరమ్మ ఇళ్ల సర్వేను తప్పులు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని కలివేముల, చర్లగూడెం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, కారొబార్లు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేలో అర్హులైన వారందరి వివరాలను జాగ్రత్తగా పరిశీలించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికి సర్వే చేపసి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కంది మండలానికి 9,444 ఇళ్లు మంజూరు అయ్యాయని ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ మాధవరెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు ఆటోలు సీజ్


వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

కల్హేర్(నారాయణఖేడ్): సరియైన ధ్రువపత్రాలు లేకపోవడంతో ఐదు ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. మంగళవారం సిర్గాపూర్ మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఎస్ఐ.వెంకటరెడ్డి మాట్లాడుతూ వాహనాలను రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, ఇతర పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పశువైద్య శిబిరాలతో ప్రయోజనం


దూడకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి పాండ్య

రాయికోడ్(అందోల్): ఆయా గ్రామాల్లో పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి పాండ్య పేర్కొన్నారు. మండలంలోని పాంపాడ్ గ్రామంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువుల ఆరోగ్యాన్ని పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు సోకే గర్భసంబంధ రోగాలపై నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచించారు. కార్యక్రమంలో గోపాల మిత్రులు తుక్కారెడ్డి, శివకుమార్, బాబయ్య, మైనొద్దీన్, పోషకులు ఉన్నారు.

ఘనంగా మల్లన్న జాతర

నారాయణఖేడ్: మల్లన్నస్వామి జాతర మహోత్సవాలు మండలంలోని నమ్లిమేట్ గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మలన్న ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామపెద్దలు ఆయనను శాలువాలతో సన్మానించారు. గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.


మల్లన్నస్వామిని దర్శించు కుంటున్న భక్తులు

క్రిస్మస్ సందడి

జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ సందడి నెలకొంది. బుధవారం క్రీస్తు జననాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను జరుపుకొంటారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయా గ్రామాల్లో చర్చిలను విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజలకు దుస్తులు, కేక్‌లు పంచిపెడుతున్నారు.. షాపింగ్ మాల్స్ ఇతర దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.


కొండాపూర్(సంగారెడ్డి): చెర్ల గోపులారం అంగన్‌వాడీ కేంద్రంలో..


న్యాల్‌కల్: హద్నూర్‌లోని నవభారత్ పాఠశాలలో..


పటాన్‌చెరు టౌన్: పాస్టర్లకు కేకులు ఇస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్


సంగారెడ్డి టౌన్ : భారతి సిమెంట్ ఆధ్వర్యంలో కేకుల పంపిణీ


జిన్నారం (పటాన్‌చెరు): కేక్‌కట్ చేస్తున్న నాయకులు


సంగారెడ్డి : డీసీఎంలో కేకులు తెచ్చి పంచుతున్న నాయకులు


రామచంద్రాపురం: కేకులు పంపిణీ చేస్తున్న పుష్ప


ఇస్మాయిల్‌ఖాన్ పేటలో ఊరేగుతున్న అయ్యప్పస్వామి

వైభవంగా అయ్యప్ప శోభాయాత్ర

సంగారెడ్డి టౌన్ : సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్‌పేట గ్రామంలో బక్క బలరాం గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్పస్వామి శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. గ్రామపుర వీధుల్లో బ్రహ్మశ్రీ గంగాధర శర్మ పర్యవేక్షణలో కేరళ వాయిద్యా కళాకారుల విన్యాసాలు, మహిళల నృత్యాలతో అంగరంగ వైభవంగా హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్పస్వాములు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులతో ముప్పు

నారాయణఖేడ్: పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరమని పొగాకు నియంత్రణ విభాగం జిల్లా సూపర్‌వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. పొగాకు నియంత్రణలో భాగంగా ఖేడ్, రాజీవ్‌చౌక్, కొత్త బస్టాండ్ పరిసరాల వద్ద మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు ఉత్పత్తులైన బీడీ చుట్ట, సిగరెట్, జర్దా, తంబాకు, పాన్ మసాలా వంటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. వీటి వాడకం వల్ల హైపర్ టెన్షన్, నోటి క్యాన్సర్, శ్వాసకోస, గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. విద్యాలయాల చుట్టూ ఉత్పత్తుల అమ్మకం నిషేధమన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రవీణ్ కుమార్ ఉన్నారు.


పొగాకు ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

మహిళా సంఘానికి 25 సంవత్సరాలు

హత్నూర (సంగారెడ్డి): గ్రామైక్య సంఘం ఏర్పరచుకొని 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంఘం మహిళలు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం హత్నూర మండలం నస్తీపూర్ వెలుగు గ్రామైక్య సంఘం 25వ వార్షికోత్సవం చేశారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడంతో పాటు గతంలో జిల్లా కలెక్టర్‌గా ఉన్న హనుమంతరావు సైతం గ్రామైక్య సంఘాన్ని అభినందించారు. గ్రామంలో ఆడపిల్ల పుడితే సంబరమంటూ కార్యక్రమం.. సంఘం భవనానికి గ్రామానికి చెందిన సామాజిక సేవాకర్త వెంకట్‌రెడ్డి స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతో భవనాన్ని నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో మాజీ గ్రూప్ లీడర్లకు సన్మానం చేశారు. ఆడపిల్ల కన్న తల్లికి బిడ్డకు నూతన వస్త్రాలు పెట్టి సన్మానం చేశారు. అలాగే, వెయ్యి రూపాయలతో సుకన్య యోజనా పథకం చేయించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు సువర్ణ, ప్రధానోపాధ్యాయులు లోక్‌నాథ్, సీసీ కల్పన, వీఏఓ ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, గ్రూప్ లీడర్లు, సభ్యులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకొంటున్న మహిళలు

ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు


ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని, దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం పోచారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణం, జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్, పీఏసీఎస్ చైర్మన్ భిక్షపతి, మాజీ ఎంపీటీసీ భిక్షపతి, సీనియర్ నాయకుడు దశరథ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న గోదావరి

జిన్నారం (పటాన్‌చెరు): క్షేత్రస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి పిలుపునిచ్చారు. మంగళవారం జిన్నారం మండల కేంద్రంలోని 37వ పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఏర్పుల వీరేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు కార్యకర్తలకు గోదావరి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రతి పేదవాడి గడపకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మండల నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాల్సిందే..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం నిరసనలు, ర్యాలీలు దిష్టిబొమ్మ దహనాలు చేశారు.. అమిత్ షాను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని పలువురు డిమాండ్ చేశారు.


జహీరాబాద్ టౌన్: కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


జహీరాబాద్‌లో నిరసన తెలుపుతున్న నేతలు


సంగారెడ్డి జోన్: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

'కుటుంబ సంక్షేమ నిధి' పథకంతో లబ్ధి

రామచంద్రాపురం(పటాన్ చెరు): టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కన్వీనర్ గుంటి విశాలి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. రూ.1200 చెల్లించి యూనియన్ సభ్యత్వం తీసుకున్న ఉపాధ్యాయులకు ఇది వర్తిస్తుందని చెప్పారు. సాధారణ మరణమైన, ఆకస్మికమైన మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు రూ.6 లక్షలు చెల్లిస్తారని అన్నారు. గత 15 నెలల్లో 32 కుటుంబాలకు కోటి 92 లక్షలు ఈ పథకం ద్వారా చెల్లించినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జిన్నారం (పటాన్‌చెరు): గుమ్మడిదల మండలం అన్నారంలోని వాయువిహార్ కాలనీలో యూజీడీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు పంచాయతీ ఈఓ సంగీత స్థానిక నాయకులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీల అభివృద్ధికి గ్రామపంచాయతీ నిధులు రూ. 30 లక్షలు కేటాయిస్తూ సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి, సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి , సాయి చందర్, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో కలపాలని విజ్ఞప్తి


వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్తులు తదితరులు

జిన్నారం (పటాన్‌చెరు): నూతనంగా ఏర్పాటు కానున్న గడ్డపోతారం మున్సిపాలిటీలో నల్తూరు గ్రామాన్ని కలపాలని గ్రామస్తులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన నివాసంలో మాజీ ఎంపీపీ రవీందర్‌గౌడ్‌తో కలిసి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. నూతన మున్సిపాలిటీలో గ్రామాన్ని కలపడం వల్ల అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రాజు, పర్వతాలు, భీమ్రావు, రమేష్, నాగభూషణం చారి, నర్సింగ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**



నారాయణఖేడ్: సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం ఖేడ్‌లోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో నిజాంపేట్ మండలానికి చెందిన అంజవ్వ, పోచయ్య, దుర్గారెడ్డి, నజీర్, చిన్నలింగయ్య, లచ్చవ్వ, కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన అఫ్రిన్, నాగయ్య, సిర్గాపూర్ మండలం కడ్పల్‌కు చెందిన సాయిలు ఉన్నారు.

◆ **ఎనిమిది మందికి జరిమానా**

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా, జైలు విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ కథనం ప్రకారం.. సోమవారం నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఎనిమిది మందిని అదుపులోని తీసుకున్నట్లు చెప్పారు. వారిని మంగళవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపరచగా ఆరుగురికి ఒక్కొక్కరికి రూ. 1500 జరిమానా.. మరో ఇద్దరికి రూ.2 వేలు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

◆ **ఘనంగా ఎల్లమ్మతల్లి కల్యాణం**

జిన్నారం (పటాన్‌చెరు):జిన్నారం గ్రామానికి చెందిన గవిండ్ల వెంకట్ రెడ్డి నివాసంలో మంగళవారం ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వెంకటేశంగౌడ్, ప్రతాప్ రెడ్డి, మురళి, వీరారెడ్డి, భోజిరెడ్డి, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

◆ **అయ్యప్ప సన్నిధిలో ఎమ్మెల్యే**

నారాయణఖేడ్: ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కేరళ రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శబరిమలకు వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ అయ్యప్ప స్వామి వేషాధారణలో ఉన్న బాలుడిని చూసి మంత్రముగ్ధులైన ఎమ్మెల్యే ఆ బాలుడిని అభినందించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.



◆ **యువతి అదృశ్యం**

పటాన్‌చెరు టౌన్: యువతి అదృశ్యమైన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పటాన్‌చెరు శాంతినగర్ కాలనీకి చెందిన ఓ యువతి (24) డిగ్రీ చదివి ఇంటివద్దే ఉంటుంది. ఈ నెల 22న ఆమె సోదరుడు చదివే పాఠశాలలో కార్యక్రమం ఉండటంతో ఆమె తల్లి, సోదరుడుతో కలిసి పాఠశాలకు వెళ్లింది. అనంతరం సాయంత్రం తల్లి, సోదరుడు ఇంటికి వచ్చారు. యువతి ఇంటికి రాలేదు. దీంతో యువతికి ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

◆ **మహిళకు కుట్టు మిషన్ అందజేత**



పటాన్‌చెరు టౌన్: నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన ఎం.డీ గౌసియా బేగం భర్తను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తనకు అండగా నిలవాలని ఎమ్మెల్యేను కోరగా.. కుట్టు మిషన్ కొనుగోలు చేసి అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, ప్రమోద్ గౌడ్, సత్తయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా భాగంగా నిర్వహించిన మిషన్ భగీరథ ట్రయల్ రన్ విజయవంతమైందని మున్సిపల్ చైర్ పర్సన్ రోజా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మున్సిపల్ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకే మిషన్ భగీరథ శుద్ధ జలాలను ఇంటింటికి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ మేరకు మంగళవారం 5వ వార్డు ఐడీఏ కాలనీ, 17వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చైర్ పర్సన్ శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ ఏఈ శ్రీకాంత్, మున్సిపల్ కిష్టయ్య, కౌన్సిలర్ బీరప్ప యాదవ్, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.


ట్రయల్ రన్‌ను ప్రారంభించిన చైర్ పర్సన్ రోజా

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

కల్హేర్(నారాయణఖేడ్): విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన కల్హేర్ మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రైతు కోడి సాయి గొండ గ్రామశివారులో గేదెలను మేపుతుండగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్ వైర్‌కు తాకి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదే విలువ రూ. 85 వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.